గోల్డెన్‌ ఫ్రూట్స్‌తో లాభాలు బాగు



కొత్తపల్లె గ్రామంలో సాగు చేసిన గోల్డెన్‌ ఫ్రూట్‌ పంట



ప్యాకింగ్‌కు సిద్ధంగా ఉన్న గోల్డెన్‌ ఫ్రూట్స్‌

- కిలో గోల్డెన్‌ ఫ్రూట్స్‌ రూ.300లు
- ఇతర రాష్ట్రాలకు ఎగుమతి

పులివెందుల రూరల్‌ : గోల్డెన్‌ ఫ్రూట్స్‌తో లాభాలు చాలాబాగున్నాయని స్థానిక రైతు పుష్పనాథరెడ్డి అంటున్నారు. విశాఖపట్టణంలో ఆ ప్రాంత రైతు సాగు చేసిన గోల్డెన్‌ ఫ్రూట్స్‌ మొక్కలను మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో తన 5 ఎకరాల పొలంలో సాగుచేసినట్లు ఆయన తెలిపారు. గుజరాత్‌ రాష్ట్రం నుంచి కిలో రూ.3.60 లక్షలతో విత్తనాలను కొనుగోలు చేసి పొలంలో సాగు చేసినట్లు తెలిపారు. గోల్డెన్‌ ఫ్రూట్స్‌కు బెంగుళూరు, తమిళనాడు, హైదరాబాద్‌ ప్రాంతాల్లోని మార్కెట్‌లో మంచి డిమాండ్‌ ఉండడంతో మన ప్రాంతంలో గోల్డెన్‌ ఫ్రూట్స్‌ సాగు చేస్తే ఎలా ఉంటుందని కొత్త ప్రయోగం చేసినట్లు ఆ రైతు తెలిపారు.

మార్కెట్‌లో మంచి డిమాండ్‌ :

గోల్డెన్‌ ఫ్రూట్స్‌కు మార్కెట్‌లో మంచి డిమాండ్‌ ఉంది. గోల్డెన్‌ ఫ్రూట్స్‌ అచ్చం గంగిరేణి కాయలు మాదిరిగా పుల్లగా, తియ్యగా ఉన్నాయి. ఈ ఫ్రూట్స్‌కు రోజు రోజుకు డిమాండ్‌ పెరుగుతోంది. వీటిని చూసిన వారంతా అచ్చం రేణికాయలు మాదిరిగా ఉన్నాయని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

బీపీ, షుగర్‌కు మంచిది..



గోల్డెన్‌ ఫ్రూట్స్‌ తినడంవల్ల బీపీ, షుగర్‌కు మంచిది. అలాగే హెల్త్‌కు చాలా బాగుంటందని రైతులు అంటున్నారు. వినూత్న పద్ధతిలో ఈ పంటను మన ప్రాంతంలో సాగు చేస్తే ఎలా ఉంటుందని మొదటగా 5 ఎకరాలలో ఈ పంటను సాగు చేశా. 5 ఎకరాలలో పంట సాగుకు రూ.3.60 లక్షల ఖర్చు చేశాను. ఇప్పటికీ ఇతర మార్కెట్‌లో గోల్డెన్‌ ఫ్రూట్స్‌కు ధరలు బాగా ఉండటంతో లాభాలు వస్తున్నాయి.

– పుష్పనాథరెడ్డి(రైతు), పులివెందుల

క్లుప్తంగా

నేటి నుంచి హజరత్‌ హుస్సేన్‌ వల్లి ఉరుసు

పెండ్లిమర్రి : మండలంలోని మొయిళ్లకాల్వ గ్రామంలో వెలసిన శ్రీనారాయణస్వామి ఆరాధన, శ్రీ హజరత్‌ హుస్సేన్‌ వల్లి ఉరుసు ఉత్సవాలు మంగళవారం నుంచి రెండు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం గంధంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. బుధవారం ఉరుసు ఉత్సవాలు, ఆలయ అవరణలో బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే చెక్కభజన, చిన్నమ్మ కథ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

వ్యాసరచన పోటీలకు విశేష స్పందన



వ్యాసరచన పోటీలను పర్యవేక్షిస్తున్న అధ్యాపకులు

పులివెందుల టౌన్‌ : పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విద్యార్థులకు నెహ్రూ యువకేంద్రం, స్నేహిత అమృతహస్తం సేవా సమితిల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ శ్రీనివాసులు మాట్లాడుతూ చదువుతోపాటు పోటీలలో రాణించి మంచి ప్రతిభ కనబరచాలన్నారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు రాజు, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎన్నికల ఫ్లైయింగ్‌ స్క్వాడ్‌ బృందం

ఎర్రగుంట్ల : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం కలమల్ల పరిధిలో ఎన్నికల ఫ్లైయింగ్‌ స్క్వాడ్‌, విజిలెన్స్‌, కలమల్ల పోలీసులు సంయుక్తంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నట్లు వారు తెలిపారు.

జూదరుల అరెస్ట్‌

ముద్దనూరు : మండల పరిధిలోని కొర్రపాడు గ్రామ శివారులో సోమవారం పేకాట ఆడుతున్న 6 మంది జూదరులను అరెస్ట్‌ చేసి వారి వద్ద నుంచి రూ.11,200 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు స్పెషల్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ బ్యూరో సీఐ చెన్నారెడ్డి, స్థానిక ఎస్‌ఐ చంద్రమోహన్‌లు తెలిపారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

పులివెందుల రూరల్‌ : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లాయర్‌ కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని జెఎన్‌టీయూ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఈ దశనుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కేసులు నమోదు చేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఛాత్రాలయ విద్యార్థులకు అన్నదానం

కమలాపురం : పట్టణంలోని కె.అప్పాయపల్లెలో వెలసిన ఎయిమ్‌ ఫర్‌ సేవ (అనాథ బాలుర ఛాత్రాలయం) విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సోమవారం నాయిబ్రాహ్మణ వీధికి చెందిన శిరన్నగారి వెంకటసుబ్బన్న జ్ఞాపకార్థం ఆయన తనయుడు శేషు విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

సామూహిక లక్ష్మీ పూజ

వల్లూరు : మండలంలోని మాచిరెడ్డిపల్లెలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం సామూహిక లక్ష్మీపూజ కార్యక్రమం జరిగింది. వేద పండితులు పసుపు ముద్దలతో లక్ష్మీదేవి ప్రతిమలను చేసి దీపాలను వెలిగించి మహిళలచే సాంప్రదాయబద్ధంగా కుంకుమార్చనను నిర్వహించారు. ఉదయం వేద పండితుల ఆధ్వర్యంలో మూలమంత్ర, నవగ్రహ జపాలను, గణపతి, నారాయణ సూక్త, శ్రీ లక్ష్మీనృసింహ మంత్ర సంపుటిత హోమాలను వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

అర్హులకు భూ పంపిణీ చేయాలి

ఎర్రగుంట్ల : అనధికారిక భూ కేటాయింపు అరికట్టి, గతంలో మాదిరిగా అసైన్‌మెంట్‌ కమిటీ సమావేశం నిర్వహించి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీలకు భూ పంపిణీ చేపట్టాలని సీపీఐ పిలుపు మేరకు సోమవారం ఎర్రగుంట్ల తహసీల్దార్‌ కార్యాలయంలో సీపీఐ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

మహిళలు ఆరోగ్యంపట్ల శ్రద్ధ తీసుకోవాలి



మాట్లాడుతున్న జెఎన్‌టీయూ ప్రిన్సిపాల్‌ వసుంధర

పులివెందుల రూరల్‌ : మహిళలు ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జెఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్‌ వసుంధర తెలిపారు. సోమవారం పట్టణంలోని జెఎన్‌టీయూ కళాశాలలో సీఎస్‌ఈ డిపార్ట్‌మెంట్‌ ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్‌ శాంతిశ్రీ,, డాక్టర్‌ లక్ష్మీప్రియలు హాజరై స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాటి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వైస్‌ ప్రిన్సిపాల్‌ రమణారెడ్డి, అధ్యాపకులు జెస్సికా, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

నాపరాయి పరిశ్రమను గట్టెక్కించండి

–ఎమ్మెల్యే డాక్టర్‌ ఎం.సుధీర్‌రెడ్డికి వినతి



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో చర్చిస్తున్న నాపరాయి, గనుల పరిశ్రమ యజమానులు

ఎర్రగుంట్ల : వేలాది కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్న నాపరాయి పరిశ్రమను గట్టు ఎక్కించాలని ఎర్రగుంట్ల గని, పాలీష్‌మీషన్‌ పరిశ్రమల యజమానులు ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డికి విన్నవించారు. సోమవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మైనింగ్‌, విజిలెన్స్‌ శాఖ అధికారులు, పట్టణ నాపరాయి పరిశ్రమ యజమానులు ఎమ్మెల్యేను కలసి మాట్లాడారు. రాయల్టీ వల్ల పరిశ్రమ మనుగడ దెబ్బతింటోందని దీని వల్ల దీనిపై ఆధారపడ్డ వేలాది కుటుంబాలు రోడ్డున పడనున్నాయన్నారు. అలాగే ఈ పరిశ్రమలపై ఆధారపడి కట్టుడు రాళ్లు రవాణా చేసే ట్రాక్టర్ల యజమానులు ఉపాధి కోల్పోనున్నారన్నారు. పరిశ్రమకు సంబంధించి లైసెన్స్‌లు కూడా మంజూరు చేయాలని కోరారు. రాయల్టీ విధింపు మరోసారి పరిశీలించాలని వారు విన్నవించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే రాయల్టీ విషయంలో పరిశ్రమలకు ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. దీనిపై మరోసారి పరిశీలించాలని మైనింగ్‌ విజిలెన్స్‌ అధికారులకు ఆయన సూచించారు. దీంతో ఆ శాఖ అధికారులు రెండు రోజులు గడువు ఇవ్వాలని వారు కోరారు.

విత్తన గుళికల తయారీపై అవగాహన



విత్తన గుళికల తయారీ గురించి వివరిస్తున్న అడిషనల్‌ డీపీఎం వసంతకుమారి

వేముల : వర్షాధార భూములలో పీఎండీఎస్‌లో వేసే విత్తన గుళికల తయారీ విధానంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అడిషనల్‌ డీపీఎం వసంతకుమారి తెలిపారు. సోమవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, ఏడీఏ అశోక్‌రెడ్డిలతో కలిసి విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో పీఎండీఎస్‌ విధానంపై రైతులకు వివరిస్తూ భూమిని బీడుగా ఉంచకుండా పీఎండీఎస్‌ వేసి భూసారాన్ని పెంచుకోవాలన్నారు. భూమిలోని సూక్ష్మ జీవులను కాపాడాలని.. 365 రోజులు పంటలతో కప్పి ఉంచాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమన్నారు. తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించేందుకు ప్రకృతి వ్యవసాయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విత్తన గుళికలు తయారు చేసుకోవడానికి బీజామృతం తయారు చేసుకోవాలన్నారు. జల్లెడ పట్టిన బంకమట్టి, బూడిద, ఘన జీవామృతం పొడిని గుళికల తయారీలో ఉపయోగించి విత్తన గుళికలను తయారు చేసుకోవాలన్నారు. ఇలా చేయడంవల్ల భూమిలో వేసిన విత్తనాలు చీమలు, పక్షులు తినడంవల్ల ఇతర తెగుళ్లు సోకకుండా విత్తన గుళికలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మాస్టర్‌ ట్రైనర్‌ పావని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామాంజనేయులు, ప్రణీత, ఉమాదేవి, వెంకటేష్‌ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



గంగమ్మతల్లికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

జమ్మలమడుగు రూరల్‌ : పట్టణంలోని గంగమ్మ దేవాలయంలో సోమవారం విజయగణపతి, కాశీ విశ్వేశ్వరుడు విగ్రహ ప్రతిష్టలను భక్తులు ఘనంగా నిర్వహించారు. కుభాభిషేక ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయన కమిటీ సభ్యుడు మురళి తెలిపారు. భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

11న ఉచిత మెగా మెడికల్‌ క్యాంప్‌



మాట్లాడుతున్న కొవ్వూరు రమేష్‌రెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్‌ : స్థానిక ఐఎంఏ హాల్‌లో ఈ నెల 11న ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 వరకు కొవ్వూరు రమేష్‌రెడ్డి చారిటబుల్‌ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్‌ క్యాంప్‌ను నిర్వహించనున్నట్లు కొవ్వూరు రమేష్‌ రెడ్డి తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను అనారోగ్యం బారిన పడటంతో 2003 మార్చి 11న లివర్‌ ట్రాన్స్‌ప్లాంట్‌ జరిగిందని, ఇప్పటికి 21 ఏళ్లు అయిందన్నారు. బ్రెయిన్‌డెడ్‌ అయిన వరంగల్‌ జిల్లా పాలంపేటకు చెందిన స్వప్న అనే అమ్మాయి తనకు లివర్‌ ఇచ్చిందన్నారు. ఆమె కుటుంబానికి తాను రుణపడి ఉన్నానన్నారు. సొసైటీ ద్వారా పేదలకు వడ్డీలేని రుణాలు, మెడికల్‌ క్యాంప్‌లు, పేదలకు కుట్టుమిషన్లు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. ఈనెల 11న మెగా మెడికల్‌ క్యాంప్‌ను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. యశోద హాస్పిటల్‌ కన్సల్టెంట్‌ హెపటాలజిస్ట్‌ డాక్టర్‌ ధర్మేష్‌ కపూర్‌, అసోసియేట్‌ కన్సల్టెంట్‌ హెపటాలజిస్ట్‌ డాక్టర్‌ వైవీ.భార్గవ్‌, ప్రియభావన హాస్పిటల్‌ మెడికల్‌ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ డాక్టర్‌ ఉమామహేశ్వరరెడ్డి, బీపీ, షుగర్‌, గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల నిపుణుడు డాక్టర్‌ హరిప్రియ వైద్యసేవలు అందిస్తారన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్‌ కోసం 9247840240, 9177500399 నంబరుకు సంప్రదించాలన్నారు.

ఘనంగా దర్గా ఉరుసు

కమలాపురం : మండలంలోని పందిళ్లపల్లెలో వెలసిన శ్రీహజరత్‌ మత్‌లూబ్‌ అలీషా దర్గా ఉరుసు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సోమవారం దర్గా పీఠాధిపతి మీరా మో. దీన్‌ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తుల నడుమ ఉరుసు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారి మజార్‌పై పూల చాదర్‌ సమర్పించి ప్రత్యేక ఫాతెహా నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు

జమ్మలమడుగు రూరల్‌ : విద్యార్థులు ఇష్టంగా చదవాలని ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వరయ్య అన్నారు. సోమవారం మైలవరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల తల్లి, తండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాటాడారు. మరికొద్ది రోజుల్లో 10వ తరగతి పబ్లిక్‌ పరీక్షలు రానున్నాయని విద్యార్థులు సెల్‌ఫోన్‌, టీవిలకు దూరంగా ఉండి చదవాలని ఆయన సూచించారు. 25 రోజుల్లో కష్టపడితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి మధుసూదనరావు, రామలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్చీ నిర్మాణంపై ఎమ్మెల్యేకి వినతి

జమ్మలమడుగు : అత్యంత రద్దీ ప్రదేశం పాతబస్టాండ్‌ సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాలైన తహసీల్దార్‌, ట్రెజరీ, రిజిస్ట్రారు కార్యాలయాలతోపాటు పోలీసుస్టేషన్లు ఉన్నాయి. ఉద్యోగులు ఆటోలను పెట్టుకునే టందుకు గతంలో కొంత స్థలాన్ని తహసీల్దార్‌ కార్యాలయం ఆవరణలో స్టాండ్‌కు ఏర్పాటు చేశారు. ఆ స్టాండ్‌ స్థలంలో ఆర్చీ ఏర్పాటుకు సోమవారం అధికారులు గుంతలు తవ్వడంతో ఆటో డ్రైవర్లు ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించగా.. ఆర్డీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఆర్చీ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు.

పాలిటెక్నిక్‌ విద్యార్థుల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్‌, అధ్యాపక సిబ్బంది

కమలాపురం : కమలాపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ బి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 2వ తేదీ నుంచి తమిళనాడులోని అవడిలో మురుగప్ప పాలిటెక్నిక్‌ కళాశాలలో జరిగిన నేషనల్‌ టెక్‌ ఫెస్ట్‌లో కమలాపురం పాలిటెక్నిక్‌ విద్యార్థులు దిలిప్‌కుమార్‌, నిర్మల్‌నారాయణ, నితిన్‌కుమార్‌రెడ్డి అశోక్‌, వీర వెంకటేష్‌లు ఎలక్ట్రానిక్‌ విభాగంలో ఏర్పాటు చేసిన నూతన ఆవిష్కరణకు ప్రథమ, ద్వితీయ బహుమతులు వచ్చినట్లు ఆయన వివరించారు. సోమవారం బహుమతులు పొందిన విజేతలను ఆయన ప్రశంసించి అభినందించారు. సమాజానికి మరింత మెరుగైన ఆవిష్కరణలు చేయాలని, మరింత మంది విద్యార్థులు ఇటువంటి సాంకేతిక ప్రదర్శనల్లో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ట వేడుకలు



ప్రతిష్టకు ముస్తాబైన సాయిబాబా ఆలయం

వీరపునాయునిపల్లె : మండలంలోని ఎస్‌.పాలగిరి క్రాస్‌ వద్ద కాశిరెడ్డినాయ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నుంచి మూడు రోజులపాటు సాయిబాబా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పుల్లారెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం గణపతి పూజ, గోపూజ, రక్షాబంధనం, కళశ స్థాపన, తీర్థ ప్రసాద వినియోగము, సాయంత్రం 6 గంటలకు మంతపారాధన, అగ్ని ప్రతిష్ట, వాస్తుహోమం, మహా మంగళహారతి, బుధవారం ఉదయం ఏకాదశి రుద్రాభిషేకం, నవగ్రహ జపం, రుద్రహోమం, 3 గంటలకు సాయిబాబా విగ్రహ గ్రామోత్సవం, సాయంత్రం 6 గంటలకు ధాన్యాధివాసం, పుష్పాదివాసం, ఫలాదివాసం, మహా మంగళహారతి, గురువారం ఉదయం ప్రాతఃకాల పూజ అనంతరం 7 గంటలకు యంత్ర ప్రతిష్ట, బాబా విగ్రహ ప్రతిష్ట, గోదర్శనం, పూర్ణాహుతి, సర్వదర్శనం తదుపరి తీర్థ ప్రసాదవినియోగము, సాయంత్రం 6 గంటలకు బాబా పల్లకిసేవతదుపరి ధూప హారతి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. దాతల సహకారంతో మూడురోజుల పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతిష్ట కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబాకృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

ఆర్బీకే సేవలను సద్వినియోగం చేసుకోండి



వ్యవసాయపరంగా వాట్సాప్‌ను మొబైల్‌ ఫోన్‌లో డౌన్‌లోడ్‌ చేయిస్తున్న ఏడీఏ నాగరాజ

గోపవరం : రైతుభరోసా కేంద్రాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గోపవరం రైతుభరోసా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరంగా రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చేందుకు వాట్సాప్‌ గ్రూపును అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు పంటల సాగు తీసుకోవాల్సిన సస్య రక్షణపై రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే రైతులు కూడా ఈ గ్రూపు ద్వారా అధికారులకు తెలియజేసి సలహాలు పొందవచ్చన్నారు. అనంతరం రబీలో సాగైన పంటలకు సంబంధించి ఈ–పంట నమోదు, పీఎం కిసాన్‌, రైతుభరోసాలకు సంబంధించి వ్యవసాయ సిబ్బంది ద్వారా ఆరా తీశారు. ఇంకా అర్హత ఉండి రైతులకు పీఎం కిసాన్‌, రైతుభరోసా అందని వారు ఉంటే వారి వివరాలను సేకరించాలన్నారు.

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి



పులివెందులలో పట్టభద్రుడిని ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్‌ మనోహర్‌రెడ్డి తదితరులు



జమ్మలమడుగులో పట్టభద్రులను కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్‌



వేముల: ఓటు అభ్యర్థిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ, తదితరులు

జమ్మలమడుగు రూరల్‌ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని బైపాస్‌ రోడ్డులో ఉన్న సాయి శివానీ కల్యాణ మండపంలో ముద్దనూర్‌, కొండాపురం మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో ఆయన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ పార్టీ తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఎం.వి.రామచంద్రారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిలను మొదటి ప్రాధాన్యత ఓటుగా వేయించాలని ఆయన సూచించారు. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి 2024 ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి. గిరిధర్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్‌ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్‌ ఇన్‌చార్జి వైఎస్‌ మనోహర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం పట్టణంలోని ఇస్లాంపురం, ప్రశాంతినగర్‌ కాలనీ, సుజాత హాలు వీధి, ఎర్రగుడిపల్లె ప్రాంతాల్లో పర్యటించి పట్టభద్రులను ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ వరప్రసాద్‌, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ హాఫీజ్‌, సివిల్‌ సప్లయ్‌ రాష్ట్ర డైరెక్టర్‌ హాల్‌ గంగాధర్‌రెడ్డి, మార్కెట్‌ యార్డు చైర్మన్‌ చిన్నప్ప, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లె కిశోర్‌, ఖాదర్‌బాషా, పురుషోత్తం, విజయ్‌నాయుడు, కో ఆప్షన్‌ మెంబర్‌ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు డేనియల్‌బాబు, కోళ్ల భాస్కర్‌, కృష్ణమూర్తి, రసూల్‌, చంద్రమౌళి, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్‌ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అచ్చివెల్లి గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం వారు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌ యార్డు వైస్‌ చైర్మన్‌ సర్వోత్తమరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, బలరామిరెడ్డి, పుష్పనాథరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ భలపరుస్తున్న వెన్నపూస రవీంద్రనాథ్‌రెడ్డి, రామచంద్రారెడ్డిలను గెలిపించాలని రాష్ట్ర మైనింగ్‌ డైరెక్టర్‌ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డిలు స్థానిక సంగమేశ్వర ఉన్నత పాఠశాల, ఎస్‌.పాలగిరి గ్రామంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మునిరెడ్డి, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరు : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా పోటీలో ఉన్న వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతుగా వైఎస్సార్‌సీ పార్టీ నాయకులు సోమవారం మండలంలో ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్‌ శ్రీధర్‌రెడ్డి, పార్టీ యూత్‌ అధ్యక్షుడు సుమంత్‌, సింగిల్‌ విండో అధ్యక్షుడు శివారెడ్డి, రామారెడ్డి, జయరామ నాయుడు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

వేముల : ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కోగటం వెంకటబయపురెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజారెడ్డిలు పట్టభద్రులను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని నల్లచెరువుపల్లె, కొండ్రెడ్డిపల్లె, నారేపల్లె గ్రామాల్లో వారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, వర్రా నారాయణరెడ్డి, ఆయా గ్రామాలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండూరు : ఈనెల 13న జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శాప్‌ రాష్ట్ర డైరెక్టర్‌ రవీంద్రారెడ్డి, మండల పరిశీలకుడు బండి రామమునిరెడ్డిలు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని సంతకొవ్వూరు, ఎస్‌.చెర్లోపల్లె, పోతలపల్లె, గంగనపల్లె, బలిజపల్లె గ్రామాల్లో వారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బండి లక్ష్మీనారాయణమ్మ, సింగిల్‌ విండో ప్రెసిడెంట్‌ శంకర్‌రెడ్డి, ఎంపీటీసీలు ఓబులేసు, విజయ్‌శంకర్‌, సర్పంచ్‌లు ఓబులేసు, విజయగోపాల్‌, ఆదర్శ ఓబుళరెడ్డి, మాజీ సర్పంచ్‌ బాల గంగిరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకు లు గంగిరెడ్డి, గంగరాజు, ముకుందారెడ్డి, శశి, మధురెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించడానికి ఎమ్మెల్యే డాక్టర్‌ మూలె సుధీర్‌రెడ్డి నియోజకవర్గంలో సోమవారం చైర్‌పర్సన్‌ వేల్పుల శివమ్మతో కలసి రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలను గెలిపించాలంటూ ఉపాధ్యాయులతోపాటు, పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. వార్డుల వారిగా కౌన్సిలర్లు షామీర్‌, గౌరీనాథ్‌, తదితరులు తమ వార్డులలో ఉన్న పట్టభద్రులు, ఉపాధ్యాయులను కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ సింగరయ్య, ఇండస్ట్రీయల్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ మార్బల్‌ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్‌ ఎం.సుధీర్‌రెడ్డి, మున్సిపల్‌ చైర్మన్‌ ఎం.హర్షవర్ధన్‌రెడ్డిలు సోమవారం పట్టణంలో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మండల పార్టీ ఇన్‌చార్జి ఎం.సురేంద్రనాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు కౌన్సిలర్లు, కోఆప్షన్‌ సభ్యులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓట్లు వేసి బలపరచాలని మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్‌ యార్డు చైర్మన్‌ రామ్మోహన్‌రెడ్డిలు సోమవారం మండల పరిధిలోని కడపనాగాయపల్లె, లోమడ, కాంబల్లె, బొజ్జాయిపల్లె, కోవరంగుంటపల్లె గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, బీఎస్‌ బ్రహ్మానందరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, శివారెడ్డి, రాజాబాబు, సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.